E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 142 గురువారం, ఏప్రిల్ 30, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## రైతు భరోసా మూడో విడత నిధుల జమ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా మూడో విడత నిధుల జమ పైన బిగ్ అప్డేట్ ఇచ్చింది. రైతు భరోసా కోసం వేచి చూస్తున్న రైతులకు నిధుల జమ పైన తాజాగా నిర్ణయం వెల్లడించింది. మూడో విడత నిధుల జమకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈ సారి నిధులు అర్హత ఉన్న వారందరికీ జమ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.రైతు భరోసా పెండింగ్ నిధుల జమ పైన ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ సారి రైతు భరోసా నిధులను ప్రభుత్వం మూడు విడతలుగా జమ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా తొలి విడత కింద లబ్ధిదారులకు రూ.3,446 కోట్లు, రెండో విడత కింద రూ.2,206 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 68,89 లక్షల మందికి లబ్ది చేకూరగా.. రెండో విడతలో 45.11 లక్షల మంది రైతులకు అందించింది. కాగా.. మూడో విడత నిధులను లబ్ది దారుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. మే తొలి వారంలోనే ఈ నిధులను జమ చేయనుంది. ఈ మేరకు ఆర్దిక శాఖ తుది కసరత్తు చేస్తోంది. నిధులను ప్రభుత్వం సేకరించే పనిలో నిమగ్నమైంది. రూ.12 వేల కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ఆర్బీఐ కు ఇండెంట్ ఇచ్చింది. ఈ నిధులతో రైతు భరోసా తో పాటుగా ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రూ 12 వేల రుణం 6 నుంచి 25 ఏళ్లల్లో చెల్లించనుందని తెలుస్తోంది. 7 నుంచి 7.5 శాతం వడ్డీకే వీటిని తీసుకోనుందని సమాచారం.




అదే విధంగా అలాగే హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకునేందుకు హైదరాబాద్ మెట్రోపాలిట న్ డెవలప్మెంట్ అధారిటీ ద్వారా నిధుల సమీకరణకు సిద్దమయ్యారు. రూ.15 వేల కోట్లు మెట్రో స్వాధీనానికి అవసరమవుతాయి. దీంతో రానున్న రెండు నెలల్లో రైతు భరోసా, మెట్రో స్వాధీనం, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం రూ.12 వేల కోట్లు సమీకరిం చేందుకు రెడీ అయింది. కాగా, రైతు భరోసా నిధుల విడుదలలో భాగంగా తొలి విడతగా ఎకరం భూమికి రూ.6 వేల చొప్పున అంది ంచారు. ఆ తర్వాత రెండో విడత కింద మరికొంత భూమికి జమ చేయగా.. మూడో విడతలో మొత్తం భూమికి అం దించనుంది. ఇక రైతు భరోసా డబ్బులు పడనివారు బ్యాంక్ కేవైసీ పూర్తి చేసుకోవాలి. బ్యాంక్ అకౌంట్‌కు ప్రతీ ఏడాది కేవైసీ పూర్తి చేయాలి. అప్పుడే బ్యాంక్ అకౌంట్ అనేది యాక్టివ్‌గా ఉం టుంది. అప్పుడే ప్రభుత్వ పథకాలకు అవుతుంది.

### స్కాలర్‌షిప్ నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం

### : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** రాష్ట్రంలోని పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్ నిధుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. గత కొంతకాలంగా సాంకేతిక కారణాలు లేదా నిధుల కొరత వల్ల ఆగిపోయిన స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే క్లియర్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదు. అందుకే స్కాలర్ షిప్ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన ప్రతి విద్యార్థికి చూస్తాం.

### పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

## చివరదిశకు చేరుకుంది

### - నాపై కక్షగట్టారు..

**బెంగాల్ :** సాయంత్రం 5 గంటల వరకు 89.99 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 142 నియోజకవర్గాలకు పోలింగ్ ప్రక్రియ ఇంకాస్సేపట్లో ముగియబోతోంది. ఉదయం నుంచీ కూడా బెంగాల్ వ్యాప్తంగా పలు చెదురుమదురు ఘటనలు నమోదయ్యాయి. కొన్నిచోట్ల తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల ఘర్షణ పడ్డారు. వారిని చెదరగొట్టడానికి పోలీసులు, భద్రత బలగాలు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది.
తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఈ మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో కోల్ కతలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన కంచుకోట భవానీపూర్



నుంచి ఆమె ఈ దఫా కూడా బరిలో ఉన్నారు. తన సమీప ప్రత్యర్థి, బీజేపీకి చెందిన సువేందు అధికారిని ఆమె ఎదుర్కొంటోన్నారు. 2021లో ఆమె ఇదే నియోజకవర్గం నుంచి ఓడిపోయారు కూడా. ఇప్పుడు గట్టిపోటీ ఇచ్చారు.కోల్ కతలో తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం మమత బెనర్జీ మాట్లాడారు. విక్టరీ సింబల్ ను ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకోబోతోన్నామని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తమకు అందిన సమాచారం ప్రకారం బెంగాల్‌లో బీజేపీ ఓడిపోతోందని తేల్చి చెప్పారు. మూడొంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మమతా బెనర్జీ కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. సీఆర్‌పీఎఫ్, కేంద్ర పరిశీలకులు ప్రజలను, మహిళలు, పిల్లలను కూడా కొడుతున్నారని, పోలింగ్ కేంద్రాలకు రానివ్వకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటోన్నారని విమర్శించారు.

### రేవంత్ రెడ్డికి నాకు వ్యక్తిగత

## పంచాయతీ లేదు

### : కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 'అధికారం రావడం, పోవ డం రొటీన్‌గా జరిగేదే. నాయకులు, ప్రభు త్వాలు మారుతుంటాయి. కానీ.. ప్రజల స్థితిగ తులు మారుతున్నాయా లేదా అని ఆలోచి ంచాలి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పాటు.. బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయి. అధికారం మనకేమీ కొత్త కాదు' అని మాజీ మంత్రి అన్నారు.గత ఎన్నికల సమయంలో ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడవద్దని, ఆగమై ఓటు వేయొద్దని అన్నారని మాజీ మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డికి.. తనకు వ్యక్తిగత పంచాయతీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతారని క్లియర్‌గా చెప్పారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలామంది చెప్పారని తెలిపారు. 2023 తర్వాత బీఆర్ఎస్‌కు చాలా షాక్‌లు తగిలాయన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. కేసీఆర్‌కు రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు' అని కేటీఆర్ తెలిపారు.

### అన్ని పంటలు కొనుగోలు చేయాలి..

## లేదంటే రైతుల పక్షాన పోరాటం చేస్తాం..

### - సీఎం రేవంత్ రెడ్డి హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్ :** కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయలేదని.. పంట కొనుగోళ్లలోనూ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల వేళ చెప్పిందొకటి.. అధికారంలోకి వచ్చాక చేసేదొకటి.. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని హరీశ్‌రావు



విమర్శించారు. తాలు పేరిట తరుగు తీస్తే తోలు తీస్తా అన్న సీఎం రేవంత్ రెడ్డి.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి చూడాల న్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా ఇంకా కొనుగోళ్లు ఎందుకు మొదలుపెట్టలేదని ప్రశి ్నంచారు. మిల్లుల దగ్గర కూడా బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఎం డల్లో రైతులు మాడిపోతున్నా ప్రభుత్వానికి సోయి లేదా అని ప్రశ్నించారు.మాట ఇచ్చిన ప్రకారం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ధాన్యం డబ్బులతో పాటే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పొద్దుతిరుగుడు రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? 20 తెలిపారు.

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు

### : మంత్రి ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు ప్రారంభమయ్యాయి.

### మేము లేకపోతే మీరెవరో

## ట్రంప్ ఇంట్లో ట్రంప్ పైనే సెటైర్లు



**అమెరికా :** కింగ్ ఛార్లస్.. ప్రస్తుతం అమెరికాలో పర్య టిస్తోన్నారు. రెండు రోజుల పర్యటన కోసం క్వీన్ కెమెల్లాతో కలిసి ఇప్పటికే రాజధాని వాషిం గ్టన్ డీసీకి చేరుకున్నారు. వైట్ హౌస్ లో ఆయ నకు ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్.. వారిని సాదరంగా ఆహ్వానించారు. కింగ్ ఛార్లెస్ గౌరవార్థం.. డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేకంగా డిన్నర్ ఏర్పాటు చేశారు. అమెరికా కాలమానం ప్రకారం.. మంగళవారం రాత్రి ఈ విందు ఏర్పాటైంది.ఇందులో కింగ్ ఛార్లెస్ మాట్లాడారు. సరదా వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు లేకపోతే అమెరికన్లు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వస్తుందని సెటైర్లు వేశారు. అమెరికన్లకు ఇంగ్లీష్ ఎప్పటికీ వచ్చి ఉండేది కాదనే విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. బ్రిటీషర్ల నుంచే అమెరికన్లు ఇంగ్లీష్ నేర్చుకున్నారని నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీనికి బదులుగా ఫ్రెంచ్ భాషను మాట్లాడే పరిస్థితి వచ్చి ఉండేదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ఒక రకంగా డొనాల్డ్ ట్రంప్ కు కౌంటర్ ఇచ్చినట్టే.రక్షణ విషయంలో రెండవ ప్రపంచ యుద్ధం నుండి యూరోపియన్ మిత్రదేశాలు ఫ్రీలోడింగ్ చేస్తున్నాయని డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన వ్యాఖ్యలను కింగ్ ఛార్లెస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు కూడా. "మిస్టర్ ప్రెసిడెంట్.." అని నేరుగా డొనాల్డ్ ట్రంప్ ను సంబోధిస్తూ ఈ వ్యాఖ్యల్నట చేశారు.

## ఫ్లెక్సీల కోసం గొడవలా,

## అతిగా ప్రవర్తించద్దు చంద్రబాబు సీరియస్..



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. కొందరు నేతల తీరు పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కీలక సూచనలు చేసారు.నేతలు.. కార్యకర్తలు తప్పు చేస్తే.. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని వ్యాఖ్యానించారు. ఈ మధ్య జరిగిన సంఘటనలు తనను మనస్థాపానికి గురి చేశాయని చెప్పారు. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నామరి... మన నేతలు కూడా సరిగా వ్యవహరించ కుంటే బాధ కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలి అందుబాటులో ఉండాలని... ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ఉండాలని సూచించారు.వైసీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక.. ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. మనది అభివృద్ధి.. వాళ్లది అవినీతి... మనది వికాసం... వాళ్లది విధ్వంసమని చెప్పుకొచ్చారు. మనం రిలాక్స్ అయితే.. అబద్ధాలు ప్రపంచమంతా తిరుగుతాయన్నారు. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయలని సూచించారు. తాను-పవన్ కళ్యాణ్ చక్కగా ఉంటున్నాం... మంచి రిలేషన్ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఇదే క్షేత్ర స్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా వ్యవహరించాలని సూచించారు. బీజేపీని కూడా సమన్వయం చేసుకుని వెళ్లాలి.రాష్ట్రానికి-కేంద్రానికి గ్యాప్ లేదు.. రాకూడదని చెప్పారు.

పార్టీ నేతలకు దిశా నిర్దేశం

మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలని చంద్రబాబు సూచించారు. నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవరిస్తే ప్రజలు హర్షించరన్నారు. గత పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశాం... ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారని గుర్తు చేసారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు, సెటిల్మెంట్లకు దూరంగా ఉందామని సూచించారు. మనకు ప్రజలు సహకరించారు.. నమ్మకం పెట్టుకున్నారు.. ప్రస్తుతం ప్రజలు మనల్ని గమనిస్తున్నారని చెప్పారు. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే.. భవిష్యత్తులో నష్టం జరుగుతుందని హెచ్చ రిక చేసారు.

## హసన్పర్తి పోలీస్ స్టేషన్‌పై డీసీపీ ఆకస్మిక తనిఖీ







**తెలుగు గళం న్యూస్ హసన్పర్తి, ఏప్రిల్ 29**
వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత బుధవారం హసన్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తనిఖీ సందర్భంగా కేసు డైరీలు, జనరల్ డైరీ, రిజిస్టర్లు మరియు ఇతర రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై సిబ్బందికి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, ముఖ్యంగా యువతలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సీఐ చేరాలు, ఎస్సైలు దేవేందర్, రవి, గోవర్ధన్ పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో గుడిసెల తొలగింపు- బాధితుల ఆందోళన



**తెలుగు గళం న్యూస్ వరంగల్, ఏప్రిల్ 29**
లక్ష్మీపురం గుడిసె సెంటర్‌లో గుడిసెల తొలగింపుపై వివాదం నెలకొంది. తమ గుడిసెలను బలవంతంగా పీకేసి రోడ్డు మీదకు నెట్టేశారని బాధితులు ఆరోపించారు. ఈ ఘటనపై బుధవారం వారు మీడియా ముందుకు వచ్చి తమ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల వివరాల ప్రకారం, 2022లో తిమ్మాపూర్ శివారులోని బెస్తం చెరువు సమీపంలో లక్ష్మీపురం పేరుతో కొందరు పేద కుటుంబాలు గుడిసెలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. అయితే, సెంటర్ నాయకుడిగా ఉన్న సాంబమూర్తి తన ఆధీనంలో ఉన్న వారితో కలిసి గుడిసెలను బలవంతంగా తొలగించాడని వారు ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయించి, నాలుగు సంవత్సరాలుగా నివసిస్తున్న గుడిసెలను పీకేయించారని బాధితులు తెలిపారు. తమ వద్ద నుండి డబ్బులు వసూలు చేసి, అనంతరం గుడిసెలను ఇతరులకు అమ్ముతున్నారని కూడా ఆరోపించారు. ఈ ఘటనతో నిరాశ్రయులైన తాము న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. గుడిసెల తొలగింపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమకు భద్రతతో పాటు పునరావాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తం చేసిన వారిలో మన్నూరు జ్యోతి, వెంకటలక్ష్మి, సమీనా, బాబర్, నాగేందర్, కిరణ్, తబిత, ఆరోగ్యం, గణేష్, చరణ్, శోభ, పుష్ప తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీ నుండి ధర్మారపు సాంబమూర్తి బహిష్కరణ




**తెలుగు గళం న్యూస్ వరంగల్ ఏప్రిల్ 29** సిపిఎం పార్టీ నుండి ధర్మారపు సాంబమూర్తిని బహిష్కరించినట్లు సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు. లక్ష్మీపురం గుడిసెలకు బాధ్యుడిగా ఉన్న సాంబమూర్తి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని, పేదల గుడిసెలను పీకివేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై పార్టీ పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఆయన తన ప్రవర్తనను మార్చుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నియమాలకు విరుద్ధంగా, ఒంటెద్దు పోకడతో వ్యవహరించినందుకు సాంబమూర్తిని పార్టీ నుండి బహిష్కరించినట్లు సిహెచ్ రంగయ్య స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు రావద్దు

- కొనుగోలు, రవాణా వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 29**



జనగాం జిల్లా రఘునాథ్ పల్లి మండలం కోమల్ల గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు, నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. టోకెన్ విధానం ద్వారా వచ్చిన ధాన్యాన్ని అదే రోజున తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో నిర్వాహకులు, రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# తమ్మడపల్లి (జి)లో 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత

- 564 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన గాదె శ్రీజ









**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 29**
జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని సాధించారు అని ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య తెలిపారు. వారిలో 8 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. గాదె శ్రీజ 564 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. దామెర దీక్ష 552 మార్కులు, గాదరి అరవింద్ వర్మ 537 మార్కులు సాధించారు. గ్రామానికి చెందిన విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఫలితంగా ఈ విజయాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గాను పహాడ్ క్రాస్ వద్ద రైతుల భారీ ధర్నా

**- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**
**- వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం కలెక్టర్ కు అందజేత**
**- ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలంగాణ రైతు సంఘం వినతిపత్రం అందజేత**

**భూక్య చందు నాయక్**
**తెలంగాణ రైతు సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి**
















**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 29**
తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన ధర్నాలో నిర్వహించారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ సమావేశానికి హాజరైన స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారికి రైతాంగ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. మరియు జనగామ మండలంలోని గానుగుపాడు క్రాస్ వద్ద రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సర్వే చేసి సందర్శించి సమస్యలను గుర్తించారు. ప్రతి సమస్యను పరిష్కారం చేయాలని ట్రాన్స్పోర్టు లారీలను తరగతిలో పంపించి ధాన్యం లిఫ్టింగ్ చేయాలని డిమాండ్ చేశారు.

సమస్యలు :-

1. ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టి తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.
2. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రవాణా ట్రాన్స్పోర్ట్ లారీలు రాకపోవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు కావున తక్షణమే పరిష్కారం చేయగలరు.
3. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచుల కొరత తీవ్రంగా ఉంది కాబట్టి సకాలంలో అందించాలి.
4. పి.ఎ.సి.ఎస్. సహకార సంఘాలకు కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలి.
5. తాలు, తరుగు మట్టి షాటేజీ (కొరత) పేరుతో రైతుల ధాన్యం, మిల్లర్ల కట్టింగును అరికట్టాలి.
6. షాటేజీ (కొరత) మరియు పొట్టి రకం దాన్యం పేరుతో రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న మిల్లులను సీజ్ చేయాలి.
7. మిల్లర్ల వర్కింగ్ చార్జీలు 18 కోట్ల రూపాయలు విడుదల చేసి, రైతుల ధాన్యం దిగుమతి చేసుకొని మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి. 8. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆన్లైన్ ట్రక్ షీట్ విధానం తీసుకు రావడం వలన లారీలు సుదూర ప్రాంతాలకు వెళ్లకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని, కాబట్టి గ్రామాలకు దగ్గర ఉన్న 20 కిలో మీటర్ల లోపు ఉన్న మిల్లులకు ట్యాగ్ చేయాలీ.
9. 40 కిలోల 650 గ్రాముల మాత్రమే ధాన్యం కాంటా వేయాలనే నిబంధనలు ఉన్నప్పటికిని 41 కిలోలకు పైగా ఉండాలని మిల్లర్ల షరతు పెట్టి ధాన్యం దిగుమతి చేసుకోకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు.
10. వ్యవసాయ శాఖ ఏఈవోలు పొట్టి గింజలు సి గ్రేడ్ ధాన్యం అని సెంటర్లలో చెక్చేసి టోకెన్ ఇవ్వాలి.
11. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ట్రాన్స్పోర్ట్ ఇతర సమస్యలు పరిష్కారం చేయాలి. ఇట్టి ధర్నా కార్యక్రమాలను జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న రైతులను నాయకులను అరెస్టు చేసి సొంత పూచికతపై విడిపించారు. అదేవిధంగా సిఐ సందర్శించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ గ్రామ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి గానుగు పహాడ్ సర్పంచ్ అనూష మహిపాల్ ముదిరాజ్‌తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, గానుగు పహాడ్ ఉపసర్పంచ్ కుర్ర శంకర్ నాయక్ పెద్ద తండా ఎం ఉపసర్పంచ్ గోగులోతు ఝాన్సీ రాజు నాయక్ వివిధ గ్రామాల గ్రామాల రైతులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా బాలల రక్షణ బి డ్రగ్స్ పై అవగాహన







**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 29**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఐ సి డి స్ మెప్మా మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మెప్మా కార్యాలయంలోసి డి పి ఓ మధురిమ అధ్యక్షతన సైబర్ క్రైమ్,బాలల రక్షణ,యువతను మాదకద్రవ్యాల భారీ నుండి రక్షించేందుకు,యాంటీ డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానం కోసం వాడే సెల్ ఫోన్లు సైబర్ క్రైమ్ లకు దారితీస్తున్నాయని ప్రతి తల్లిదండ్రులు వీటిపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండి అప్రమత్తంగా ఉండాలని,పిల్లల ప్రవర్తన పట్ల ఎలాంటి మార్పు కనిపించినా వెంటనే స్పందించి పిల్లలకి అవగాహన కల్పించాలని తెలిపారు. షీ టీం,సైబర్ క్రైమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,కెరీర్ పై దృష్టి పెట్టాలని,మాదకద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. గంజాయి లేదా డ్రగ్స్ విక్రయాలు, రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడం కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కాటన్ భాస్కర్ ఆధునిక టెక్నాలజీలో మంచిని మాత్రమే స్వీకరించాలని..చెడు వ్యసనాల వైపు దారి మల్లొద్దని వేసవి సెలవులను విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ కోసం మరియు శరీర దారుఢ్యం కోసం వినియోగిం చుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ ముష్కే శ్రీనివాస మాట్లాడుతూపిల్లలు తప్పు చేస్తున్నప్పుడు ఒంటరిగా ఉండడానికి ప్రయత్నం చేస్తారని,వారి ప్రవర్తనలో కూడా మార్పులు వస్తాయని వాటిని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు అయ్యే ముందు సిగరెట్లకు అలవాటు పడతారని, సిగరెట్టు అలవాటు ఉంది అనగానే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ అనేది ఏ రూపంలో నుండి వస్తుందో తెలియదు కావున వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ వలన ఫోన్లలో డబ్బులు పోయినట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మాట్లాడుతూ సైబర్ క్రైమ్,డ్రగ్స్,బాలల రక్షణ సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా మహిళా సంఘాలతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గూడ అరుణ్ కుమార్, ఐ సి డి స్ సూపర్వైజర్ అరుణ,షీ టీం నాగభవ్య, డాక్టర్. శ్రావణ్ కౌన్సిలర్స్ రామోజు రోజా రాణి,పొన్నాల మనీషా,వేల్పుల శ్రీలత, ఐ సి డి స్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి,షీ టీం నుండి నాగభవ్య,మెప్మా సి అల్ ర్ పి సుమలత,కంప్యూటర్ ఆపరేటర్ సతీష్,అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ,బత్తిని శిరీష,,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు,కిశోర బాలికలు పాల్గొన్నారు

# జనగామ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం


3. ELIGIBILITY, TERM AND COMPOSITION OF THE COMMITTEE:

1. (a) There shall be a state media accreditation committee for the state and a district media accreditation committee for every district in the state. The SMAC will issue accreditation at state level and the district media accreditation committee will issue accreditations at district, mandal, constituency level.

(b) The term of the said committees is two years from the date of appointment. However the committees shall continue to function till a new committee is constituted. The committee shall meet as and when necessary.

(c) Eligibility criteria for members in the media accreditation committees.

i) minimum ten years of experience as full time working journalist to represent big daily newspaper.
ii) minimum five years of experience as full time working journalist to represent medium daily newspaper.
iii) minimum five years of experience as full time working journalist to represent small daily newspaper.
iv) minimum ten years of experience as full time working journalist to represent electronic media.
v) minimum five years of experience as full time photographer to represent photo journalist.
vi) minimum five years of experience as full time cameraman to represent video journalist.
vii) Woman journalist with minimum five years of experience as full time working journalist to represent women journalist.

(d) If any casual vacancy is caused in the office of the members of the committee due to removal, resignation, illness, death or any other reason before expiry of the period of two years, the vacancy shall be filled with an alternative member by obtaining nomination from the respective body or a new member may be nominated by the government in such vacancy to hold office for the remaining period both in state / district accreditation committees.

(e) The members of the state media accreditation committee / district media accreditation committee shall be given accreditation at state level / district level respectively.

**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 29**

జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026--28 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్ కార్డుల జారీకి సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ కమిటీలో సభ్యులుగా నియామకానికి అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను మే 1, 2026 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయంలో సమర్పించాలని అధికారులు కోరారు.ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 ప్రకారం కమిటీలో బిగ్ తెలుగు డైలీ, ఉర్దూ డైలీ, మీడియం డైలీ, స్మాల్ డైలీ, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టుల నుండి ఒక్కొక్కరు సభ్యులుగా ఎంపిక చేయనున్నారు.అర్హతల ప్రకారం అభ్యర్థులు ఫుల్ టైం జర్నలిస్టులు కావాలి. బిగ్ డైలీ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కనీసం 10 సంవత్సరాల అనుభవం, మిగతా వర్గాల వారికి కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి.జిల్లాలోని మీడియా సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను గడువు లోపు సమర్పించాలని, గడువు తర్వాత వచ్చే దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తుతో పాటు అక్రిడేషన్ కార్డు ప్రతిని తప్పనిసరిగా జతపరచాలని సూచించారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలు పెంచాలనీ మండల బి.ఆర్.స్ పార్టీ డిమాండ్



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 29**

నర్సంపేట మండలం రామవరం గ్రామంలో బి.ఆర్.స్ మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు నర్సంపేట రూరల్ మండలం లోని రామవరం గ్రామం లో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశం లో మండల కన్వీనర్ కొమ్మల్ల గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతు గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం తో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లో 42 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి రైతులకు మక్కల కొనుగోలు లో ఇబ్బంది లేకుండ చూసుకున్నారని తెలిపారు.ప్రస్తుతం నియోజకవర్గం మొత్తం లో కేవలం 6 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుంది అని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు, క్లస్టర్ ఇంచార్జి లు కోడారి రవి,మోటూరి రవి,గడ్డం కొమురయ్య,బండారి రమేష్,వళ్ళల కర్ణకార్,మండల పార్టీ ఉపాధ్యక్షులు అల్లి రవి,రావవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జీనుకల విజేందర్ పాల్గొన్నారు.

# ఏకశిల విద్యాసంస్థల విజయకేతనం: టెక్నో స్కూల్ విద్యార్థుల సత్తా

**తెలుగు గళం న్యూస్ అయినవోలు/ఏప్రిల్ 29**

వరంగల్ జిల్లా:ఏకశిల విద్యాసంస్థలు ఈ ఏడాది ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాయి. సీబీస్ మరియు స్టేట్ బోర్డ్ పరీక్షల్లో 585, 582, 580, 578, 577, 576, 574, 573, 572, 571, 570 మార్కులు సాధించి ఏకశిల విద్యార్థులు తమ పట్టుదలను నిరూపించారు.ఈ సందర్భంగా పెంబర్తి, హసన్‌పర్తిలోని ఏకశిల టెక్నో స్కూల్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో సంస్థల చైర్మన్ డా. గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... “ఏకశిలలో విద్య అంటే మార్కులు మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించే శక్తి. ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉందని మేము నమ్ముతాం. ఆ ప్రతిభను వెలికి తీసి విజయంగా మలచడం మా లక్ష్యం” అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ విజయంతో సంస్థకు గౌరవం, గుర్తింపు మరింత పెరిగిందని, విశ్వాసం ఉంచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తుకు ఉత్తమ విద్యను అందించాలనుకునే తల్లిదండ్రులు తమ విజయయాత్రలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. అనంతరం చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి, గౌరు సువిజా రెడ్డి, ప్రిన్సిపాళ్లు బేతి శైలజ రెడ్డి, ముచ్చ స్వప్న రెడ్డి, దినేష్ రెడ్డి, ఎండీ బాబా, కేడి స్వర్ణ రాజ్, లవకుమార్, కే బిక్షపతి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జి జి. రామ్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




# ఘనంగా డిప్యూటీ ఈఈ జాటోత్ లక్ష్మణ్ నాయక్ పదవీ విరమణ

- శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు



**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**

ఆర్.డబ్ల్యూ.ఎస్ ఢ ఎస్ () విభాగంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సుదీర్ఘ కాలం సేవలందించిన శ్రీ జాటోత్ లక్ష్మణ్ నాయక్ బుధవారం పదవీ విరమణ చేశారు.సుమారు 40 ఏళ్ల పాటు నిబద్ధతతో,నిజాయితీతో ప్రభుత్వ సేవలు అందించిన ఆయన పదవీ విరమణ సందర్భంగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ లక్ష్మణ్ నాయక్ పదవిలో ఉన్నా లేకున్నా అందరినీ ఒకేలా పలకరించే అరుదైన వ్యక్తి అని, ఆయన నిగర్వం శాంత స్వభావం అందరికీ ఆదర్శమని కొనియాడారు.హోదాను తలకెక్కించుకోకుండా,ఎప్పుడూ చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే ఆయన వ్యక్తిత్వం వల్లే అందరివాడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.40 ఏళ్ల సుదీర్ఘ విధుల్లో ఎక్కడా మచ్చ లేకుండా,వృత్తి పట్ల నిబద్ధతను చాటుకున్న మహోన్నత వ్యక్తి అని ప్రశంసించారు.లక్ష్మణ్ నాయక్,ఆయన ధర్మపత్ని విజయ దంపతులకు శ్రేయోభిలాషులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ,పదవి నుంచి విరమణ పొందినా ఆయనలోని మంచితనానికి విరామం లేదని,రాబోయే శేష జీవితం ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా గడవాలని మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భూక్య కృష్ణ, పరశురాం, కోర్ర ధరమ్ సింగ్, లావుడియా గణేష్, భూక్య చరణ్ సింగ్, రాందాస్, రాజన్న, రమేష్, రవి, సునీల్, రాజేష్, అనిల్, నాగరాజు, విమల్, నగేష్, రాకేష్, రితేష్, రోహిత్, పృథ్వి, శశి, సురేష్ తదితరులు పాల్గొని లక్ష్మణ్ నాయక్ కి జ్ఞాపికలు అందజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# త్రాగునీటికి దిక్కులేని పెద్ద ఆసుపత్రి





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 29** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ కి మరియు ఆస్పత్రిని 100 ల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి అభివృద్ధి చేశామని చెప్పుకునే ప్రభుత్వాలు చెప్పుకోవడానికే “కొండ నాలుకకి మందు వేస్తే ఉన్నా నాలుక పోయింది అన్నట్లు ఉంది. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో త్రాగడానికి త్రాగు నీరు లేని పరిస్థితి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి వైఫల్యం ఈ రోజు నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్క కాటుకు గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో అక్కడ చికిత్స పొందుతున్న వారు ఇక్కడ త్రాగడానికి కనీసం బుక్కడు మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం జరిగింది..అక్కడ ఉన్న సూపర్డెంట్ ఆర్ ఎం ఓ తో అక్కడ ఉన్నా రోగులు పడు తున్నా ఇబ్బందులను చెప్పి ,వెంటనే సంబంధిత అధికారులు దృష్టి పెట్టి అక్కడ మంచి నీటి ఏర్పాటు చెయ్యకపోతే మేమే స్వయంగా ఏర్పాటు చేస్తామని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్






**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 29**

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ద్వారక పేట రోడ్డు ప్రధాన రహదారి కూడలి వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ ప్రజల అధికంగా రద్దీగా తిరిగే చోటు కావడంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని వారు అన్నారు. ప్రజలు ఎండల తీవ్రత దృష్ట్యా వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,హనుమకొండ శ్రీధర్,బాణాల ప్రసన్న శ్రీనివాస్,పొన్నాల మనిషా ప్రకాష్, శ్రీరామోజు రోజా రాణి, వేల్పుల శ్రీలత,మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ గారు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిప్ప నాగ,కొర్ర రాహుల్,మెర్గు కిరణ్,భూక్యా గణేష్,ఉప్పల శాలూమ్,దేవోజు హేమంత్,చీకటి శివమణి,నాడెం కన్నా, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి /ఏప్రిల్ 29**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం అన్నారం పెద్దతండాకు చెందిన మాజీ ఎంపీపీ లునవత్ కమల-పంతులు మామయ్య లునవత్ ధన్ సింగ్ ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి నివాసానికి వెళ్లారు.ధన్ సింగ్ చిత్రపటానికి పూలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అదేవిధంగా, అన్నారం గ్రామానికి చెందిన దూరిశెట్టి వంశీ కృష్ణ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకొని, నేడు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పట్ల తన సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రితో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, యం. మనోజ్ గౌడ్, మండల సీనియర్ నాయకులు బొట్ల మధు, ఎస్.కె. షాబీర్ అలీ, యాకయ్య, ఇస్మాయిల్, మాంజి, ధూళియ, భోజ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ పదో తరగతి ఫలితాల్లో ఆల్ రౌండ్ షో

**- మండల టాపర్‌గా వంగ పల్లవి.. 100 శాతం ఉత్తీర్ణతతో విద్యాశాఖ రికార్డు!**

SCHOOL WISE SSC RESULTS_2025-26 of REGONDA Mandal

| Sl. No | Name of the School | No.of Students Appeared | | | No.of Students Passed | | | No.of Students Failed | | | Passed percent % | | | School 1st Topper Name & Secured Marks | | School 2nd Topper Name & Secured Marks | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Boys | Girls | Total | Boys | Girls | Total | Boys | Girls | Total | Boys | Girls | Total | 1st Name | Marks out of 600 | 2nd Name | Marks out of 600 |
| 1 | ZPHS BHAGIRTHIPET | 7 | 2 | 9 | 7 | 2 | 9 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | NEERATI RAMU | 482 | PASULA SADHANA | 481 |
| 2 | ZPHS KANIPARTHY | 4 | 0 | 4 | 4 | 0 | 4 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | SADHU HARSHITHKUMAR | 469 | K SHIVANAGENDRA | 440 |
| 3 | ZPHS MADTHAPALLY | 7 | 10 | 17 | 7 | 10 | 17 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | TADISHETTY HASINI | 536 | CHELIKA AISHU | 532 |
| 4 | ZPHS RANGAIAH PALLY | 16 | 2 | 18 | 16 | 2 | 18 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | S NITHIN | 547 | S SAIKIRAN | 533 |
| 5 | ZPHS REGONDA | 10 | 4 | 14 | 10 | 4 | 14 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | V SRINATH | 545 | K ANJIVARSHINI | 537 |
| 6 | ZPHS REPAKA | 5 | 1 | 6 | 5 | 1 | 6 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | S SRIRAM | 468 | L SIDDU | 459 |
| 7 | ZPHS THIRUMALAGIRI | 4 | 2 | 6 | 4 | 2 | 6 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | T LAXMITHA | 513 | M HEMALATHA | 474 |
| 8 | KGBV-REGONDA | 0 | 41 | 41 | 0 | 41 | 41 | 0 | 0 | 0 | 0 | 100 | 100 | P INDHUJA | 538 | M SAHASNI | 534 |
| | | | | | | | | | | | | | | P SHRAVYA | 538 | | |
| 9 | MJPBOYS-REGONDA | 77 | 0 | 77 | 77 | 0 | 77 | 0 | 0 | 0 | 100 | 0 | 100 | K ARAVIND | 566 | P RAJUKUMAR | 565 |
| | | | | | | | | | | | | | | | | D SHIVARUTHWIK | 565 |
| 10 | VANI VIDYANIKETHAN HIGH SCHOOL Pvt... | 14 | 15 | 29 | 14 | 15 | 29 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | VANGA PALLAVI | 567 | M YOGITHA | 558 |
| | TOTAL | 144 | 77 | 221 | 144 | 77 | 221 | 0 | 0 | 0 | 100 | 100 | 100 | | | | |



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల విద్యా చరిత్రలో 2025-26 విద్యా సంవత్సరం ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. నేడు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలం అద్భుతమైన విజయకేతనం ఎగురవేసింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పోటాపోటీగా రాణించి వందకు వంద శాతం ఉత్తీర్ణతను నమోదు చేయడం విశేషం.ఈ అసాధారణ ఫలితాలపై మండల విద్యాధికారి (ఎంఈఓ) ప్రభాకర్ హర్షం వ్యక్తం చేస్తూ,రేగొండ విద్యాశాఖ సత్తాను జిల్లా వ్యాప్తంగా చాటిచెప్పిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

**మేటిగా నిలిచిన ప్రతిభావంతులు**
ఈ ఏడాది ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య అత్యంత కఠినమైన పోటీ నెలకొంది.కేవలం ఒక్క మార్కు వ్యవధిలోనే మొదటి మూడు స్థానాలు ఖరారవ్వడం గమనార్హం.
ప్రథమ స్థానం మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వంగ పల్లవి 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి 'మండల టాపర్'గా నిలిచారు.తన అద్భుత ప్రతిభతో పాఠశాలకు,మండలానికి గర్వకారణంగా నిలిచారు.
ద్వితీయ స్థానం రేగొండ ఎంజేపీ (వీజీూ) బాయ్స్ పాఠశాలకు చెందిన కె. అరవింద్ 566 మార్కులు సాధించి తృటిలో ప్రథమ స్థానాన్ని చేజార్చుకున్నప్పటికీ, మండల స్థాయిలో రెండో ర్యాంకును కైవసం చేసుకుని సత్తా చాటారు.
తృతీయ స్థానం అదే ఎంజేపీ బాయ్స్ పాఠశాలకు చెందిన పి. రాజ్ కుమార్, డి.శివ రుత్విక్ లు ఇద్దరూ తలా 565 మార్కులు సాధించి సంయుక్తంగా మండల మూడో స్థానాన్ని దక్కించుకున్నారు.

**విద్యాశాఖ సమష్టి కృషికి నిదర్శనం**
మండల వ్యాప్తంగా ఉన్న మొత్తం 10 ఉన్నత పాఠశాలల నుండి ఈ ఏడాది 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.ఫలితాల్లో ఈ 221 మంది విద్యార్థులూ ఉత్తీర్ణులై,రేగొండ మండలం 100% (వంద శాతం) ఫలితాలను సాధించడం ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ, గురుకుల పాఠశాలలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**హర్షం వ్యక్తం చేసిన అధికారులు,తల్లిదండ్రులు**
ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ గారు మాట్లాడుతూ..ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడం,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని కొనియాడారు.విద్యార్థుల కఠోర శ్రమకు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తోడై ఈ విజయానికి బాటలు వేశాయని పేర్కొన్నారు.మండల స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందించారు.

# మహబూబాబాద్ జిల్లా రెండు ర్యాంకర్ గా మధులిక






**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా**
విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో దేశ గాని మధులిక అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆమెకు సంబంధించిన ముఖ్యాంశాలు:మార్కులు: మొత్తం 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు.కుటుంబం: ఈమె మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు దేశగాని కృష్ణ ఉమాదేవిల చిన్న కుమార్తెచదువు: మధులిక స్థానిక ఒక ప్రైవేట్ పాఠశాలలో (వర్సటైల్) విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు.తమ కుమార్తె సాధించిన ఈ గొప్ప విజయం పట్ల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు.

# సరస్వతి అంత్య పుష్కరాలను వైభవంగా నిర్వహిద్దాం:మంత్రులు కొండా సురేఖ,శ్రీధర్ బాబు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణపై మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన,రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పారిశుధ్యం, భద్రత, తాగునీరు, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు.రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరుగనున్న ఈ అంత్య పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను,టీజర్‌ను ఈ సందర్భంగా మంత్రులు విడుదల చేశారు.భక్తుల సౌకర్యార్థం సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని,ఘాట్ల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,ధార్మిక సలహాదారు గోవింద హరి,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జనగణన శిక్షణ

**- గణనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలి:తహసీల్దార్ హేమ**




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**
కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జనగణన శిక్షణ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి మండల ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ ఎన్. హేమ ముఖ్య అతిథిగా హాజరై,శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.మూడు రోజుల పాటు క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన పద్ధతులు,వివరాల సేకరణ మరియు డిజిటల్ నమోదుపై శిక్షణ పొందిన సూపర్ వైజర్లు,ఎన్యూమరేటర్లకు తహసీల్దార్ హేమ చేతుల మీదుగా విధి నిర్వహణకు సంబంధించిన ఆర్డర్ కాపీలను అందజేశారు.వాటితో పాటు అధికారిక గుర్తింపు కార్డులు,గణన ప్రక్రియలో అవసరమయ్యే ముఖ్యమైన మెటీరియల్స్‌ను సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. దేశ ప్రగతిని సంక్షేమ పథకాల రూపకల్పనను ప్రభావితం చేసే అత్యంత కీలకమైన ప్రక్రియ జనగణన అని పేర్కొన్నారు.ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి,ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఫీల్డ్ ట్రైనర్లు ఇచ్చిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పారదర్శకంగా గణన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జ్యోత్స్న,ఫీల్డ్ ట్రైనర్లు కల్పనా కుమారి,ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రఘు పాల్గొన్నారు.వీరితో పాటు శిక్షణ పూర్తి చేసుకున్న సూపర్ వైజర్లు,ఎన్యూమరేటర్లు,రెవెన్యూ శాఖకు చెందిన ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.శిక్షణ పొందిన వారందరూ పూర్తి సన్నద్ధతతో క్షేత్రస్థాయి విధులకు సిద్ధంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు.

# బాల్య వివాహాలు సామాజిక శాపం:జగ్గయ్యపేట సర్పంచ్ శాంతాదేవి



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తపల్లి గోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.స్నేహ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ శాంతాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.అమ్మాయిలకు 18 ఏళ్లు,అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని, అంతకుముందు పెళ్లిళ్లు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బాలిక ఉన్నత చదువులు చదివి సమాజంలో గౌరవప్రదంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య మాట్లాడుతూ కిషోర బాలికలు శారీరక దృఢత్వం కోసం సరైన పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగిందని, బాలికలు ఫోన్లకు పరిమితంగా ఉండాలని హితవు పలికారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో సంభాషణలు ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎస్ఐ షా ఖాన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు.సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని,సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు.సైబర్ వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజియా బేగం,జీపీఓ సంపత్,ఏపీవో ప్రేమ్ జీ, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కిషోర బాలికలు పాల్గొన్నారు.గ్రామంలో కిషోర బాలికలు,యువత తల్లిదండ్రుల్లో సామాజిక అంశాలపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# జర్నలిస్టు మల్లూరు బిడ్డ కు పదోతరగతి లో ఏ534"




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్29(తెలుగుగళం)న్యూస్:**
తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక (జర్నలిస్ట్) సత్తుపల్లి ఆర్ సి మల్లూరు చంద్రశేఖర్ ఏకైక కుమార్తె మల్లూరు సత్యసృజన బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో 534 మార్కులు సాధించి విజయ బావుట ఎగురవేసింది.అట్టి విషయం తెలుసుకున్న వేంసూరు, సత్తుపల్లి మండలాల సీపీఎం శ్రేణులు,తోటి జర్నలిస్టులు సృజన కు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వడ్లకొండలో వరి ధాన్యం కేంద్రం ప్రారంభం చేసిన... వడ్లకోండ సర్పంచ్ డెక్క సునీత -కుమారస్వామి

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్**



**తెలుగు గళం ,పర్వతగిరి/ఏప్రిల్29**
వరంగల్ జిల్లా :పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో చౌటపల్లి పిఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ డెక్క - సునీత - కుమారస్వామి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిన్నింటి అనిల్ రావు ,జాటోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు దళారుల చేతిలో దగాపడి నష్టపోకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. తాలు మట్టి గడ్డి రాకుండా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ? 2389 కామన్ గ్రేడ్ ?2369 లతో పాటు ప్రోత్సాహకంగా ? 500 బోనస్ ఇచ్చి రైతుకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. సర్పంచ్ సునీత - కుమారస్వామి మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు కమిటీ సభ్యులకు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోలు లో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా కాంటాలు జరిపించాలని అందుకు రైతులు హమాలీలు సహకరించాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రాత్రి సమయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామపంచాయతీ తరపున లైటింగ్ ఏర్పాట్లతో పాటు మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ధాన్యం క్రయవిక్రయాలలో ఇలాంటి సమస్యలు రాకుండా రైతులు, హమాలీలు నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ ప్రారంభంలో చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య , సొసైటీ నోడల్ ఆఫీసర్ వినోద్,ఉప సర్పంచ్ బాల్లే రాజు , అతి కుమారస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మేకల రాజు (రత్న ) కోదాటి కుమార్ రావు, వార్డు సభ్యులు, సొసైటీ సీఈఓ వెంకటయ్య రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# మతాలు, పాలకులు మారినా కులవ్యవస్థ మారలేదు

- కుల నిర్మూలన జరగకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదు
- సాంస్కృతిక రంగంలో కుల నిర్మూలన ఉద్యమాలు ముఖ్య భూమిక కావాలి
- బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన
- అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు





**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 30, ఖమ్మం జిల్లా:** కుల నిర్మూలన జరగకుండా మానవ సమానత్వం రాదనీ, మానవ సమానత్వం రాకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన బుధవారం ఖమ్మం లోని రమణగుట్ట ప్రాంతంలో జిల్లా స్థాయి కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ మాట్లాడుతూ బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన జరుగుతుందన్నారు. కుల నిర్మూలన కోరుకునే సంఘాలన్ని ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆయన సూచించారు. దేశంలో మతాలు మారినా, పాలకులు మారినా, స్వాతంత్ర్యం తర్వాత పాలించే పార్టీలు మారినా కుల వ్యవస్థ పోలేదని ఆయన గుర్తుచేశారు. కులం పునాది, దాని వేళ్లు చాలా వైపులా వ్యాపించి ఉన్నాయనీ, దాన్ని ప్రజల మనసుల నుంచి పెకలించి వేయడం అంత సులభమేమి కాదన్నారు. విజ్ఞాన సమాజం, చదువుకున్న వారుండే హైదరాబాద్ లాంటి మహానగరంలో కూడా కుల వివక్ష కనిపిస్తుందంటే కుల నిర్మూలన లక్ష్యానికి ఎంత దూరంలో ఉన్నామో అర్థం చేసుకోవాలని కోరారు. కుల భావనకు, కుల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడాలి. కులం దైవ సృష్టి. అది సమాజ సామరస్యతకు ఉపయోగం. కులం పాటించడం నా జన్మహక్కు... అనే ఆలోచనలను కులం వల్ల ప్రయోజనం ఉన్న కొంత మంది వ్యాపింపజేస్తున్నారు. అలాంటి వారికి కులం వల్ల లాభం లేకుండా చేయాలి. కులవ్యవస్థ ఉంటే తక్కువ వేతనంతో కూలీలు దొరుకుతారు. కార్మికులను, రైతులను విభజించి భూస్వాములు, యజమానులు లాభపడతారు. 1857 వరకు సంస్కరణలకు ప్రయత్నించిన బ్రిటీష్ పాలకులు కులంలో వారి ప్రయోజనం చూసుకుని వదిలేశారు. ముస్లిం పాలకుల హయాంలోనూ అదే జరిగింది. స్వాతంత్రం తర్వాత పాలించే పార్టీలు మారినా కులవ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అధికారం, దోపిడీ, పని చేయకుండే సంపద పోగు చేసుకునే వారికి కులంతో లాభం. కులం తనంతట తాను పోదు. ఆ భావజాలాన్ని బద్ధలు కొట్టాలి. అన్ని రంగాల్లోనూ కుల నిర్మూలన కోసం ప్రయత్నాలు జరగాలి. సాంస్కృతిక రంగంలో ఈ దిశగా ఎక్కువ ప్రయత్నాలు జరగాలి. కుల వ్యవస్థపై పోరాటమే అంబేద్కర్ కు నిజమైన నివాళి. వాయిద్యాలు, జానపద పాటలు నిరక్ష్యరాస్యులైన గ్రామీణుల నుంచి వచ్చాయనీ, వాటిని వారి కోసమే ఉపయోగించాలి. శత్రువు వాటిని కుల వ్యవస్థను కాపాడుకునేందుకు ఉపయోగించుకుంటున్నారు. దాన్ని తిప్పికొట్టాలి. కులాలు సమానం కాకుండా సామరస్యత ఎలా సాధ్యం? అన్ని కులాలు సమానమే అయినప్పుడు అసలు కులమెందుకు? అనేది సమర్థించే వారు చెప్పాలి. కుల సామరస్యత అనేది బోగస్. కుల నిర్మూలనే జరగాలి. అంబేద్కర్ కుల నిర్మూలన అంశాన్ని రాజ్యాంగంలో చేర్చేందుకు ప్రయత్నిస్తే నాడు అడ్డుకున్నారు. సాంస్కృతిక రంగంలో కుల నిర్మూలన ముఖ్య భూమికగా మారాలి. అని ఆయన సూచించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కులరహిత సమాజ వ్యతిరేక శక్తులను గద్దె దించితేనే కుల నిర్మూలన సాధ్యమవుతుందని వారు తెలిపారు. కులరహిత సమ సమాజం కోసం అందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. కుల వ్యవస్థ వద్దంటున్న శక్తులన్ని సంఘటితం






కావాలని సూచించారు. గత నెల రోజులుగా కేవీపీఎస్ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు కులాన్ని పెంచిపోషిస్తున్నాయని విమర్శించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలించాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఇస్తే, ఆ రాజ్యాంగాన్నే మార్చాలనీ, నిర్వీర్యం చేయాలనీ, ఇచ్చిన హక్కులను కాల రాయాలనీ, సామాజిక ఉద్యమాలను అణచివేస్తూ, ప్రక్కదారి పట్టిస్తూ మత రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులరహిత సమాజం కోసం పోరాడే శక్తులు, దోపిడీ రహిత సమాజం కోసం కలిసి రావాలని కోరారు. ఆ దిశగా ఒక కార్యాచరణ రూపొందించుకుని కేవీపీఎస్ ముందుకెళ్తుందని తెలిపారు. సామాజిక ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం కెవిపిఎస్ కొనసాగిస్తున్న కృషి అభినందనీయమన్నారు కుల వివక్ష అంటరానితనం పూర్తిగా మారిపోయిందని చెబుతున్న వాళ్లు కుల దురహంకార హత్యలను గుర్తించడం లేదన్నారు

కులం పేరుతో జరిగే దౌర్జన్యాలు దేశ సరిహద్దుల్లో చనిపోయిన సైన్యం కంటే కూడా మనదేశంలో ఆధిపత్య అగ్రకులాల దౌర్జన్యాలకు అట్టడుగు పేదలు ఆహుతయ్యారని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులం పునాదుల పైన ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమన్న విషయాన్ని ప్రతి సామాజిక సంఘ కార్యకర్త తమ గమనంలో ఉంచుకోవాలన్నారు. కులానికి పునాదిగా ఉన్న మనువాద వ్యవస్థ మూలాలను పెకిలించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు అధికారుల స్థాయిలో కూడా కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని చెప్పారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ కుల వివక్ష రూపం మార్చుకుందే తప్ప సమాజం నుంచి పూర్తిగా తొలగిపోలేదని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉందన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న వారి పట్ల కులదుహరంకార హత్యలు, దాడులు జరుగుతున్న హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నాయకులు మాట్లాడరెందుకు? అని ఆయన ప్రశ్నించారు. గరికపాటి నరసింహారావు, చినజీయర్ స్వామిలు కులాన్ని పొగుడ్తూ మాట్లాడే మాటలను ఆయన ఎండగట్టారు. కులం లేని సమాజం కోసం కమ్యూనిస్టులు, ప్రగతిశీల శక్తులు, ఇతరులు కలిసి రావాలని కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు పేదలు, దళితులు, అణగారిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణచివేస్తున్నాయని విమర్శించారు. సాంస్కృతిక సారథితో కుల నిర్మూలన ప్రచారం నిర్వహించాలనీ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టు బెంచ్ కు వెళ్లాలనీ, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలనీ, హిందూ సమ్మేళనాల్లో మనిషిని మనిషిగా గుర్తిస్తారా? అనే అంశాలపై గ్రామ స్థాయి నుంచి ఇతర సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. విష్ణు, అకడమిక్ కన్వీనర్ బండారు రమేష్, టిపిఎస్కె జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు నామా లక్ష్మీనారాయణ, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, టిఎంహెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు కత్తి నెహ్రూ, బహుజన నాయకులు పి వి సిద్ధార్థ, పాగి వెంకన్న, పమ్మి రవి, కొలువుల సంఘం నాయకులు కోటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కర్లకుంట నరేష్, అద్దంకి విప్లవ్ కుమార్, గుమ్మడి భిక్షం, ఎస్ కె సైదులు, సత్యం, జార్జి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 92% ఉత్తీర్ణత: ధారావత్ దేవి ఫస్ట్

**తెలుగు బలం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 29**




వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 38 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై, అందులో 35 మంది ఉత్తీర్ణులు కావడంతో 92% ఉత్తీర్ణతను నమోదు చేసింది.

**స్కూల్ టాపర్స్:**

1. ప్రథమ స్థానం: ధారావత్ దేవి -- 512 మార్కులు
2. ద్వితీయ స్థానం: ఆకుతోట శ్రీవల్లి -- 499 మార్కులు
3. తృతీయ స్థానం: ఎడ్ల శరణ్య -- 480 మార్కులు

ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయినిలకు అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పారశాల విద్యార్థుల ఘనత,మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**





గోరి కొత్తపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో సత్తా చాటారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుం టున్నారు.జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన పాతపల్లి వైష్ణవి 529 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా,రఘుసాల భవ్య శ్రీ 508 మార్కులు,బోడకుంట్ల అవంతిక 502 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఘనమైన ఫలితాలను నమోదు చేశారు.గురుకుల విద్యార్థి ఈర్ల మున్నా 537 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా,శానబోయిన బాను 512 మార్కులు సాధిం చారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని,ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ విద్యా ర్థుల పట్టుదల వల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందించి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# పదోతరగతి ఫలితాలలో నారాయణ దుందుభి"

**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్29(తెలుగుగళం) న్యూస్:**సత్తుపల్లి నారాయణ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన బోధనను మరోసారి రుజువు చేశాయి. ఈ సందర్భంగా కంబశీపాటి లాస్య శ్రీ 591 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, మారాం సోఫియా 587 మార్కులతో ద్వితీయ స్థానం, పోలా తాప్సిక శ్రీ 586 మార్కులతో తృతీయ స్థానం పొందారు. అదేవిధంగా మొత్తం 24 మంది విద్యార్థుల్లో 21 మంది 500కు పైగా మార్కులు సాధించగా, 15 మంది 550కు పైగా మార్కులు సాధించారు. పాఠశాల సగటు 549.6 మార్కులు నమోదయ్యాయి. ఈ విజయంపై ఏజీఎం రాంకీ, ఆర్ఐ క్రాంతి, ప్రిన్సిపల్ రామ్మూర్తి, హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకడమిక్ డీన్ రవీంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ విద్యార్థి తాహిర్ అహ్మద్







**తెలుగు గళం న్యూస్ వరంగల్/వర్ధన్నపేట ఏప్రిల్ 29**


వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీకి చెందిన ముహమ్మద్ తాహిర్ అహ్మద్ పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చాడు.వర్ధన్నపేటలోని అల్ఫోర్స్ స్కూల్లో విద్యనభ్యసించిన తాహిర్ అహ్మద్, తాజాగా విడుదలైన ఫలితాల్లో 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి స్కూల్ సెకండ్ టాపర్‌గా నిలిచాడు.చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణతో శ్రమించిన తాహిర్ అహ్మద్, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ఈ అద్భుత విజయాన్ని సాధించాడు.సమయపాలన, పట్టుదల, కృషి అతని విజయానికి ప్రధాన కారణాలుగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి తాహిర్ అహ్మద్‌ను అభినందిస్తూ, అతని కృషి, నిబద్ధత ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు యాకూబ్బీ, ముహమ్మద్ ఖాజామియా తమ కుమారుడి విజయంపై ఆనందం వ్యక్తం చేయగా, గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు తాహిర్ అహ్మద్‌ను అభినందించారు.

# పర్వతగిరి మండలంలో 89.2% ఉత్తీర్ణత: బాలికలదే పైచేయి

**- మండల టాపర్‌గా జమల్‌పురం ట్రైబల్ స్కూల్ విద్యార్థిని బి. నవ్య - 569 మార్కులు**



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 29**





వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలో ఎస్ఎస్సి ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి మొత్తం 530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 473 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల ఉత్తీర్ణత శాతం 89.2%గా నమోదైంది. 217 మంది బాలురు పరీక్ష రాయగా 185 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 85.3%. 313 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా 288 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 92%గా నమోదై బాలుర కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.మండల టాపర్స్: 1. ప్రథమ స్థానం: జమల్‌పురం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల విద్యార్థిని బి. నవ్య – 569 మార్కులు 2. ద్వితీయ స్థానం: చింతనెక్కొండ విజ్ఞాన భారతి పాఠశాల విద్యార్థిని కుడికాల ప్రశస్తి – 568 మార్కులు 3. తృతీయ స్థానం: అదే పాఠశాలకు చెందిన ఓరుగంటి అక్షయ – 565 మార్కులు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అల్లందాసు భిక్షాపతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు, ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. టేబుల్: పర్వతగిరి మండలం ఎస్ఎస్సి ఫలితాలు

| వివరాలు | బాలురు | బాలికలు | మొత్తం |
|---|---|---|---|
| హాజరైనవారు | 217 | 313 | 530 |
| ఉత్తీర్ణులు | 185 | 288 | 473 |
| ఉత్తీర్ణత % | 85.3% | 92% | 89.2 |

# శక్తి స్వరూపిణి స్త్రీ

స్త్రీ శక్తి ఏమిటో తెలుసా దోస్త్ ..
'సీతమ్మ'గా అగ్నిపరీక్షకు నిలవడం
'జానకమ్మ'గా వనవాసం చేయడం
'ద్రౌపది'గా అవమానం సహించడం
'ఉర్మిళ'గా ఏండ్లుగా ఎదురు చూడడం
'సావిత్రి'గా యముడిని ఎదిరించడం
'రుక్మిణి'గా పవిత్ర ప్రేమను చాటుకోవడం
'సరస్వతి'గా జ్ఞానోదయం చేయడం
'సత్యభామ'గా నరకాసుర వధ చేయడం
'దుర్గమ్మ'గా దుష్టశిక్షణ చేయడం
'భద్రకాళి'గా ధర్మరక్షణకు పూనుకోవడం
'సతీ'గా సర్వం త్యాగం చేయడం
'పార్వతి'గా తపస్సు చేయడం
'గౌరి'గా సౌభాగ్యాన్ని ప్రసాదించడం
'శబరి'గా నిష్కల్మష భక్తిని చాటడం
'మీరా'గా విష పరీక్షకు నిలవడం
'లక్ష్మి'గా స్వామి పాదాలు నొక్కడం
'మండోదరి'గా హితబోధ చేయడం
'అహల్య'గా శిలగా మారడం
'యశోద'గా కన్నయ్య లీలలు చూడడం
'భార్య'గా కష్టసుఖాలు అనుభవించడం
'ఆలి'గా కుటుంబాన్ని ఏకం చేయడం
'ఇల్లాలు'గా ఇంటి దీపంగా వెలగడం
అన్నింటి కన్న మిన్నగా నీకు జన్మనివ్వడం
'అమ్మ'గా సృష్టికి ప్రతిసృష్టి చేయడం !

మధుపాళీ

# శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం.



కరీంనగర్ : స్థానిక ముకరంపుర లో గల కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% ఫలితాలు సాధించారు.బెజ్జంకి తనిక్ష 584, సంటి లక్ష్మీ ప్రసన్న 581, బొద్దుల రిషిత్విక 575, సచ్వాణి ధ్రువ 574, హరీష్ రాఘవేంద్ర 573, మిద్దె తన్మై 570, ఇంకా 560-3, 550-6, 540-6, 530-6, 520-6, 510-3.వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య గారు, ఏజీఎం శ్రీ ఎమ్ రాజు గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ ప్రవీణ్ గారు, ఐపీఎల్ ఇంచార్జ్ శ్రీ సోమేశ్వర్ గారు, ఏవో శ్రీ మనోహర్ రెడ్డి గారు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ రాంప్రసాద్ గారు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రిన్సిపాల్ కుమార్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సమిష్టి కృషితో ఈ విజయం సాధించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు.

# టెన్త్ రిజల్ట్స్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిల ప్రతిభ..




**కరీంనగర్ :** పట్టణం గాయత్రి నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిలు ప్రతిభ కనపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గజ సింగవరం గ్రామానికి చెందిన ఉమారెడ్డి నిశ్విత విద్యార్థిని ఆశ్రమంలో నివాసము అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్లో 10వ తరగతి విద్యనాభ్యసించి 570 మార్కులతో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. అలాగే ఆశ్రమంలో ఉంటూవిద్యను అభ్యసించిన శ్రీలక్ష్మి 562 మార్కులు, స్మైల్ శ్రీ 517 మార్కులు, ఆకాంక్ష 493 మార్కులు, వనజ 391 మార్కులు సాధించారు. ఈ పాఠశాల ఫస్ట్ ర్యాంక్ విద్యార్థిని ఉమా రెడ్డి నిశ్విత మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తాను సాధించిన ఈ విజయం పట్ల ఆనందంగా ఉందన్నారు. గజ సింగవరం వంటి చిన్న గ్రామం నుండి వచ్చి, ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న తనకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థ అండగా నిలిచిందని, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంచిన నా గురువులకు, నాపై నమ్మకం ఉంచిన పెద్దలందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదువుకుని బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా బలమైన సంకల్పం ఉందని,ఆ బాధ్యతాయుతమైన పదవిని చేపట్టి, నా తల్లిదండ్రులకు, నా గ్రామానికి , తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్‌కు మంచి పేరు తీసుకువస్తాననీ ఉమా రెడ్డి నిశ్విత అన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు..

**సంగారెడ్డి :**జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంట్రాక్టు పద్ధతిన పాశమైలారంలోని (ఇస్నాపూర్ )ఎంవీస్ ఏసీయంఈ టెక్నాలజీస్ కంపెనీలో వివిధ క్యాటగిరిలో ఉద్యోగాలు ఉన్నాయి . ఉచిత భోజనంతోపాటు ఈఎస్ఐ,పిఎఫ్ లు కల్పిస్తూ 18 వేల నుండి 20వేల వరకు జీతం అందిస్తూ ఉద్యోగం కల్పిస్తున్నారు. ఐదవ తరగతి నుండి ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు మరిన్ని వివరాలకు 83176 84073, 9908347613 ఫోన్ నంబర్ కు పూర్తి వివరాలతో సంప్రదించవచ్చని తెలిపారు.

# మే 1న నరసప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన





**ఆస్పరి ఏప్రిల్ 29 :** ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన గ్రామం లో మే 1న నరసప్ప స్వామి విగ్రహ ప్రతిష్టన కార్యక్రమశీ నిర్వహించారు. బుధవారం పురోహితుడు గరుడాద్రి రామ సుబ్బయ్య శాస్త్రి వారి శిష్య బృందంచే 29 వ తేదీ బుధవారం 8 గంటలకు గణపతి పూజ, కంకణ ధారనము, బుత్కకి వర్ణము, కలశ స్థాపనము, అగ్ని ప్రతిష్ట గణపతి హోమము, దేవుడికి అభిషేకము, మరియు ఆరు గంటల దేవుడి విగ్రహమునకు గ్రామే ఉత్సయము తీర్థప్రసాదము 30 వ తేదీన ఉదయం 8 గంటలకు మహా సవన్నము అభిషేకం జగము హోమము 12 గంటలకు తీర్థ ప్రసాదము సాయంత్రం ద్యనాది హోమమం తీర్థ ప్రసాదము అందజేశారు.మే 1న శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 8:30 వరకు మంత్రస్థాపన, నవరత్న పంచలోహ స్థానము విగ్రహ ప్రతిష్ట కలనాసము, ప్రాణ ప్రతిష్ట, బలి పూజ హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదము జరుగును. ఈ కార్యక్రమంలో భక్త బృందం బెల్లం పెద్ద రంగన్న, దుమ్మన్న దస్తగిరి కురువ ఉమాపతి, గురుసిద్ధప్ప, ఈరన్న, కోతిరెల్ల నాగరాజు, మిషన్ పెద్ద రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భారతం - సుసంపన్న భారతం

## (30 ఏప్రిల్ "ఆయుష్మాన్ భారత్ దివస్" సందర్భంగా)

"ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం"లో భాగంగా కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్ పథకం" ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయ్యింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడు లక్షల భారతీయ అట్టడుగు వర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏ చక్కని పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా "సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్ని రాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి.

ఆయుష్మాన్ భారత్ పథక పక్షోత్సవాలు/దినోత్సవం:

"అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం" అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టడుగు వర్గాలకు ఈ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏట 30 ఏప్రిల్ రోజున "ఆయుష్మాన్ భారత్ దివస్/దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు "ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలు/పక్వాడా" జరుపుకోవడం 2019 నుంచి ఆనవాయితీగా మారింది. 2026 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ ప్రాథమిక ఆరోగ్య సురక్ష" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అభాగ్యులను ఈ ఫథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

పేదల పాలిట పెన్నిధి - ఆయుష్మాన్ భారత్ పథకం:

ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కు అని, అది విలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం, పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం, వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్య సిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించడం కొనసాగడం సంతోషదాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55 కోట్ల లబ్ధిదారులను ఈ పథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5 లక్షల కుటుంబాలు, 40 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కీళ్ల మార్పిడి, బైపాస్ సర్జరీ లాంటి వైద్య చికిత్సలు కూడా ఈ పథకం కిందకు చేర్చబడ్డాయి.

ఆయుష్మాన్ భారత్ దివస్‌లో భాగంగా గ్రామీణ స్థాయి వరకు వైద్య శిబిరాలు, ఆరోగ్య విద్య సెమినార్లు, పౌర సమాజానికి చేరువలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్య భారతమే సంపన్న భారతం అనే నినాదాన్ని నిజం చేయడానికి దేహదపడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఆసరా కావాలని కోరుకుందాం, రేపటి వైద్య ఆరోగ్య సంరక్షణకు నేడే ఆయుష్మాన్ కార్డులు తీసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# గార్లదిన్నె మండలంలో బెల్ట్ షాపుల బీభత్సం -- ప్రజల్లో ఆందోళన

**గార్లదిన్నె :**గార్లదిన్నె మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. అధికారిక వైన్ షాపుల కంటే ఎక్కువగా ఈ అక్రమ మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల మధ్య, కాలనీలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే కనబడుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ బెల్ట్ షాపుల ప్రభావంతో యువత దారితప్పుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రోజంతా ఈ షాపుల వద్దే గుమికూడి మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్న పరిస్థితి నెలకొంది. చిన్నచిన్న విషయాలకే గొడవలు, కొట్లాటలు జరుగుతుండటంతో గ్రామాల్లో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయి.మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, మద్యం వ్యసనం వల్ల అనేక ఇళ్లు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, ఈ అక్రమ బెల్ట్ షాపుల గురించి సంబంధిత అధికారులకు తెలిసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు ముడుపుల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపి అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు పునరుద్ధరించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# పదవ తరగతి ఫలితాల్లో 'వాణి విద్యానికేతన్' ప్రభంజనం:100 శాతం ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో గుర్తింపు







తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ

నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రేగొండ మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టారు.ఈ ఏడాది ఫలితాల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, మెజారిటీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించడం విశేషం.పాఠశాలకు చెందిన వంగ పల్లవి 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. మేకల యోగిత 558 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.వీరితో పాటు మరో 11 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి పాఠశాల 'వజ్రాలు'గా నిలిచారు. 500 పైగా మార్కులు సాధించిన వారి వివరాలుబానోతు రాఘవి (551), ఐతే నాగచరణ్ (548), మహమ్మద్ సోనీ (529), దుంపేటి అనుశ్రీ (522), శ్రీరాముల రాకేష్ (521), మార్త కృష్ణవేణి (520), బానోతు చైత్ర (516), మూడు ప్రవీణ్ (515), వజీరు హారిక (511), గాజర్ల జ్ఞానతేజ (510),బానోతు ఐశ్వర్య (501) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.సబ్జెక్టుల వారీగా చూస్తే, సోషల్ స్టడీస్‌లో దుంపేటి అనుశ్రీ 100కు 100 మార్కులు సాధించి రికార్డు సృష్టించగా, వంగ పల్లవి 99 మార్కులు సాధించింది. తెలుగులో మేకల యోగిత 98 మార్కులు, దుంపేటి అనుశ్రీ 97 మార్కులతో అత్యుత్తమ ప్రతిభను చాటారు.విద్యార్థుల అద్భుత విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టిన విద్యార్థులను,వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల తరపున ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై సుధాకర్ ఉక్కుపాదం:రెండు ట్రాక్టర్లు సీజ్,నలుగురిపై కేసు నమోదు







తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ

రేగొండ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా దందాను అరికట్టేందుకు రేగొండ ఎస్సై డి. సుధాకర్ గారు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా అర్ధరాత్రి చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన బుధవారం వెల్లడించారు.అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరు యజమానులు, ఇద్దరు డ్రైవర్లపై చట్టపరమైన కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.పోలీసుల కథనం ప్రకారం.. రేగొండ మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానులు సావటి హరిబాబు, బండి వంశీలు తమ వాహనాల్లో ఇసుకను తరలించేందుకు సిద్ధమవ్వగా, డ్రైవర్లు వొల్లాల రవికుమార్, గూటజు శివలు నిన్న అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా ఇసుక రవాణా ప్రారంభించారు.ముందస్తు సమాచారంతో ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో కలిసి మాటువేసి వాహనాలను అడ్డుకున్నారు.తనిఖీ సమయంలో ఇసుక రవాణాకు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు చూపకపోవడంతో, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన కింద వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్సై వివరించారు.ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ అక్రమార్కులను తీవ్రంగా హెచ్చరించారు. మండలంలో రాత్రివేళల్లో దొంగతనంగా ఇసుకను తరలిస్తే సహించేది లేదని, ప్రభుత్వ సంపదను కొల్లగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, బాధ్యులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు,అక్రమ కార్యకలాపాలపై తమ నిఘా నిరంతరం కొనసాగుతుందని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎస్సై సుధాకర్ తేల్చి చెప్పారు.ఈ అక్రమ రవాణాపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు.

# జైస్వాల్ జోరు.. రికార్డుల హోరు.. 20వ సారి 50 స్కోరుతో దిగ్గజాల సరసన స్థానం



: రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి బ్యాట్‌తో తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన జైస్వాల్, రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్‌లో యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి ఉన్నప్పటికీ, జైస్వాల్ మాత్రం తనదైన శైలిలో సైలెంట్ హీరోలా చెలరేగిపోతున్నాడు. తాజాగా సాధించిన ఈ ఫిఫ్టీతో రాజస్థాన్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన దిగ్గజాల జాబితాలో జైస్వాల్ చేరిపోయాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50౦ ఎ‌షిశీవం) చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 19 సార్లు ఈ ఘనత సాధించిన సీనియర్ ప్లేయర్ అజింక్యా రహానేను జైస్వాల్ అధిగమించాడు. కేవలం 75 ఇన్నింగ్స్‌లలోనే జైస్వాల్ 20వ సారి 50౦ మార్కును దాటడం విశేషం. ప్రస్తుతం ఇతని కంటే ముందు జోస్ బట్లర్ (25 సార్లు), సంజు శాంసన్ (25 సార్లు) మాత్రమే ఉన్నారు. జైస్వాల్ ఉన్న ఫామ్‌ను చూస్తుంటే త్వరలోనే వీరిద్దరి రికార్డులను కూడా తుడిచిపెట్టేలా కనిపిస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక 50౦ స్కోర్లు:

25 సార్లు -- జోస్ బట్లర్ (82 ఇన్నింగ్స్‌లు)
25 సార్లు -- సంజు శాంసన్ (144 ఇన్నింగ్స్‌లు)
20 సార్లు -- యశస్వి జైస్వాల్ (75 ఇన్నింగ్స్‌లు)
19 సార్లు -- అజింక్య రహానే (93 ఇన్నింగ్స్‌లు)
16 సార్లు --షేన్ వాట్సన్ (76 ఇన్నింగ్స్‌లు)

2500 పరుగుల మైలురాయికి చేరువలో యశస్వి జైస్వాల్ ఐపీఎల్ కెరీర్ ఇప్పుడు సరికొత్త శిఖరాలను తాకుతోంది. ఇప్పటివరకు ఆడిన 76 మ్యాచుల్లో జైస్వాల్ 2,472 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 28 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 2500 పరుగుల క్లబ్‌లో చేరిపోతాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలుస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌లలో 306 పరుగులు చేసిన జైస్వాల్, ఆ జట్టు తరపున రెండో అత్యధిక స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. జైస్వాల్ -- రాజస్థాన్ సైలెంట్ హీర

ప్రస్తుతం అందరి దృష్టి 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. కానీ మైదానంలో నిలకడగా రాణిస్తూ జట్టుకు విజయాలను అందిస్తున్నది మాత్రం జైస్వాల్. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పవర్‌ప్లేలో జైస్వాల్ ఇచ్చిన ఆరంభం రాజస్థాన్ విజయానికి బాటలు వేసింది. వైభవ్ సూర్యవంశీ ఆకర్షణలో జైస్వాల్ ప్రతిభ మరుగున పడిపోతోందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ జైస్వాల్ మాత్రం తన పని తాను చేసుకుంటూ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు.

# ప్లేఆఫ్స్ రేసు నుంచి ఆ 5 జట్లు అవుట్.






ప్రస్తుత సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ఏమాత్రం కలిసి రావడం లేదు. కోల్‌కతా ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ఆ జట్టుకు అవకాశాలు ఉంటాయి. అయితే, ఫామ్‌లో ఉన్న హైదరాబాద్, బెంగళూరు జట్లతో తదుపరి మ్యాచ్‌లు ఉండటం కోల్‌కతాకు పెద్ద సవాల్‌గా మారింది. లక్నో పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. రిషబ్ పంత్ నాయకత్వంలోని ఈ జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. ఒక్క ఓటమి ఎదురైనా లక్నో టోర్నీ నుంచి అధికారికంగా తప్పుకోవాల్సి ఉంటుంది. సంక్షోభంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్..ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ చేరాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింటిలో గెలవాలి. కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో ఓటమి చెందడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అత్యంత విచిత్రంగా ఉంది. ఒక మ్యాచ్‌లో 264 పరుగులు చేసిన అదే జట్టు, తర్వాతి మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలడం ఆశ్చర్యకరం. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఉన్న ఢిల్లీ, ఇకపై ప్రతి మ్యాచ్‌ను నాకౌట్‌లా భావించాల్సి ఉంటుంది.

ఆయుష్ లేని లోటుతో చెన్నై సూపర్ కింగ్స్..

చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఈ సీజన్ అగ్నిపరీక్షగా మారింది. యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అందుబాటులో లేకపోవడం జట్టు సమతుల్యతను దెబ్బతీసింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరో స్థానంలో ఉన్న చెన్నై, తదుపరి మ్యాచ్‌ల్లో ముంబై, హైదరాబాద్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాలి. సంజు శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపైనే జట్టు ఆధారపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వరుస విజయాలు సాధించకుంటే ఛాంపియన్ జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లక తప్పదు. ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతున్న తరుణంలో, దిగ్గజ జట్లు సైతం నిలకడ లేని ప్రదర్శనతో వెనుకబడుతున్నాయి. కేవలం అద్భుతాలు జరిగితే తప్ప ఈ ఐదు జట్లు ప్లేఆఫ్స్ చేరడం అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే మ్యాచ్‌లు ప్రతి జట్టు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి

# ఐపీఎల్ హిస్టరీలో తొలిసారి



ఐపీఎల్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కానీ, ఈ సీజన్‌లో జరగబోయే ఓ మాత్రం భారత టీ20 లీగ్ చరిత్రలో మునుపెన్నడూ చూడనిది. ఐపీఎల్‌లో తొలిసారిగా తండ్రీకొడుకుల జట్లు తలపడనున్నాయి. ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. లీగ్ 19వ సీజన్‌లోని మొదటి భాగం ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ క్రమంలో అసలు తండ్రీకొడుకుల జట్లు ఎప్పుడు తలపడతాయి? ఐపీఎల్‌లో ఆ చారిత్రాత్మక మ్యాచ్‌ను మనం ఎప్పుడు చూడబోతున్నాం? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ఐపీఎల్‌లో తొలిసారిగా సచిన్, అర్జున్ జట్ల మధ్య పోరు..ముందుగా, ఆ తండ్రీకొడుకులు ఎవరో తెలుసుకుందాం. మనం మాట్లాడుకుంటున్నది సచిన్ టెండూల్కర్, అతని కుమారుడు అర్జున్ టెండూల్కర్ గురించి. ఐపీఎల్ 2025 వరకు, వీరిద్దరూ ముంబై ఇండియన్స్ జట్టుతో అనుబంధం కలిగి ఉన్నారు. అయితే, ఐపీఎల్ 2026లో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. ఈసారి, ఐపీఎల్ 2026 వేలంలో ఎల్ఎస్‌జీ (రూ+) టీం అర్జున్ టెండూల్కర్ ను దక్కించుకుంది. దీంతో ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో అర్జున్ భాగమయ్యాడు. మరోవైపు, సచిన్ టెండూల్కర్ మునుపటిలాగే ముంబై ఇండియన్స్‌తో అనుబంధం కొనసాగిస్తున్నాడు. తండ్రీకొడుకుల జట్టు ఏ రోజున పోటీపడుతుంది..?ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగగానే సచిన్, అర్జున్ ఒకరినొకరు ఢీ కొట్టనున్నారు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఐపీఎల్ 2026లో మే 4వ తేదీన ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తొలిసారిగా తలపడనున్నాయి. అదే రోజు, ఐపీఎల్‌లో తండ్రీకొడుకులు కూడా తొలిసారిగా ఒకరినొకరు ఎదుర్కోనున్నారు. ఈ మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుంది.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు



బంగారం ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు లక్ష ఎనభై వేలకు ఎగబాకిన బంగారం ధరలు యుద్ధం నేపథ్యంలో దాదాపు 30 వేలకు పైగా దిగి వచ్చింది. దీంతో చాలా మంది బంగారం ధరలు లక్షకు చేరువ అవుతాయని అందరూ ఊహించారు. కానీ డాలర్ పుంజుకోవడంతో మళ్లీ గోల్డ్ రేట్స్ పెరగడం ప్రారంభమైంది. కాగా, ఏప్రిల్1,2026 బుధ వారం రోజున బంగారం ధరల స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ. 10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ. 10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ. 10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ. 10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ. 10 తగ్గడంతో 1,49,120గా ఉంది.


ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉంగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ. 10 తగ్గడంతో 1,49,120గా ఉంది. అద విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ. 10 తగ్గడంతో 1,36,690గా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ. 10 తగ్గడంతో 1,36,690గా ఉంది.

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?




అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్స్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు. ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతోౖన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది. అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు. ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు. స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు. 9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

## పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్వా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

## 20 ఏళ్ల 'పోకిరి'..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'పోకిరి'. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 2006 ఏప్రిల్ 28న ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజు నుంచే రికార్డుల వేట మొదలు పెట్టింది. అప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న అన్ని రికార్డులను తిరగరాసేసింది. 200లకు పైగా కేంద్రాల్లో 100 రోజులు, 15 కేంద్రాల్లో 200 రోజుల పాటు ప్రదర్శించబడిన మొదటి తెలుగు చిత్రంగా పోకిరి నిలిచింది. కేవలం రూ.12 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపు రూ. 40 కోట్లకు పైగా షేర్ సాధించింది. తద్వారా ఈ షేర్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా పోకిరి రికార్డులకు ఎక్కింది. ఈ సినిమాలో మహేష్ సరసన ఇలియానా హీరోయిన్ గా నటించింది. అలాగే ప్రకాశ్ రాజ్, నాజర్, ఆశిష్ విద్యార్థి, షయాజీ షిండే, బ్రహ్మానందం, అలీ, వేణు మాధవ్, సత్య ప్రకాశ్, సుబ్బరాజు, మాస్టర్ భరత్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక పోకిరి సినిమాలో హైలెట్ అంటే మహేష్ పోషించిన పండుగాడు పాత్రనే అని చెప్పుకోవచ్చు. తన దైన శైలిలో మహేష్ బాబు చెప్పిన డైలాగులు, మేనరిజమ్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు.ఇదిలా ఉంటే పోకిరి సినిమా కథ రాసుకున్నప్పుడు తొలుత మహేశ్‌ని అనుకోలేదట పూరి జగన్నాథ్. మాస్ మహారాజ రవితేజని దృష్టిలో పెట్టుకొని ఈ స్టోరీని రెడీ చేశాడట. అయితే అప్పటికే రవితేజ చేతిలో పలు సినిమాలు ఉండడంతో పోకిరి సినిమాను చేయలేకపోయాడట రవితేజ. దీంతో సీన్ లోకి మహేశ్ ఎంట్రీ ఇచ్చేశారట. అలాగే ఈ సినిమాకు 'ఉత్తమ్ సింగ్.. సన్నాఫ్ సూర్య'అని టైటిల్‌ను పూరి ఫిక్స్ చేసుకున్నాడట. అయితే రవితేజ తప్పుకోవడం వల్ల టైటిల్‌తో పాటు కథలో కొన్ని మార్పులు చేసి పోకిరి అనేపోకిరి సినిమాకు హీరోయిన్‌గా ఇలియానా కూడా ఫస్ట్ చాయిస్ కాదు. తొలుత ఈ చిత్రానికి హీరోయిన్‌గా సూపర్ హీరోయిన్ అయేషా టాకియాను సంప్రదించారట. కానీ ఎందుకో ఆమె ఒప్పుకోలేదట. అలాగే బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్‌ని తీసుకున్నాక షూటింగ్‌కి రెడీ అవుతున్న సమయంలో ఆమె కూడా హ్యాండించిందట. దీంతో చివరి నిమిషంలో ఇలియానాను సంప్రదిస్తే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. మొత్తానికి పోకిరి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకున్న వీరు అన్ లక్కీ అని చెప్పవచ్చు.



## ఆ హీరోని నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నా.

ప్రముఖ నటుడు దర్శకుడు రవి బాబు త్వరలోనే రేజర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ.. తన కెరీర్, తోటి నటులతో అనుభవాలు, సినిమా పరిశ్రమలోని కొన్ని ధోరణులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ మహేష్ బాబు వ్యక్తిత్వం గురించి, అలాగే సినిమా ఆడియో లాంచ్‌ల పట్ల తనకున్న తీవ్ర వ్యతిరేకత గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. మహేష్ బాబుతో కలిసి 'మురారి' చిత్రంలో పని చేసిన అనుభవం గురించి అడిగినప్పుడు, రవి బాబు మహేష్‌ను ప్రశంసించారు. చాలా కూల్ గా ఉంటాడు.. నాకు మహేష్ చిన్నప్పటి నుంచి తెలుసు. మా ఎదురింట్లోనే ఉండేవాడు," అని ఆయన గుర్తు చేసుకున్నారు. మహేష్ బాబు చాలా సరదాగా, నిరాడంబరంగా, క్యాజువల్‌గా ఉంటారని, "ఆ పెద్ద స్టార్ నేను" అనే వైఖరి ఆయనలో ఏమాత్రం కనిపించదని రవి బాబు వెల్లడించారు. ఆయన ఎప్పుడూ చాలా మామూలుగానే ఉంటారని, ఒక మంచి వ్యక్తిగా, మంచి మనిషిగా మహేష్‌ను ప్రశంసించారు రవిబాబు.అలాగే ఆడియో లాంచ్‌లు లేదా ఇతర సినిమా ప్రచార కార్యక్రమాలకు తాను హాజరుకానని రవి బాబు తెలిపారు. వాటిని చాలా బోరింగ్‌గా, ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా భావిస్తానని పేర్కొన్నారు. తాను అసలు జన సమూహాల్లోకి వెళ్లే రకం కాదని, ఒక పెళ్లిలో 500 మంది ఉంటే భోజనం కూడా చేయకుండా వచ్చేస్తానని తన వ్యక్తిత్వాన్ని వివరించారు. ఆడియో లాంచ్‌లు తనను ఒక బందీగా కూర్చోబెట్టి, స్వీయ ప్రచార ప్రక్రియలా అనిపిస్తాయని రవి బాబు అభిప్రాయపడ్డారు. అక్కడ యాంకర్లు సోషల్ మీడియాలో వ్యక్తిని అనౌన్స్ చేయడం, వారి ఏ వీలు ప్లే చేయడం వంటభవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలావి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, వీలు ప్లే చేయడం వంటివి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, డ్యాన్సర్‌లు వంటి వాటికే ప్రాధాన్యత ఉంటుందని, అది కేవలం ప్రచార కార్యక్రమంలాగే ఉంటుందని ఆయన విమర్శించారు. అందుకే తన సినిమాల ఆడియో ఫంక్షన్లకు కూడా తాను వెళ్లనని రవి బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలా మంది భావిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పాట బాగుంటే దానంతట అదే ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని, హడావిడి చేయాల్సిన అవసరం లేదని రవి బాబు చెప్పుకొచ్చారు.



## వేణుస్వామి, ప్రవీణ వస్తారు.. మాట్లాడుకుందాం రా..!

మ్యారేజ్ ముసుగులో మనీ ట్రాప్.. బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డి వర్సెస్ టెక్కీ ధర్మేంద్ర వివాదంలో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు తెరపైకి వస్తున్నాయి. అషురెడ్డి అండ్ ఫ్యామిలీ తనను నిండా ముంచేశారని ధర్మేంద్ర సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు ఫైలయింది. రేపోమాపో అషురెడ్డి సహా ఆమె తల్లికి నోటీసులు ఇవ్వనున్నారు పోలీసులు. అషు రెడ్డి ఎపిసోడ్‌లో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. సెటిల్‌మెంట్ కోసం చీ=× ధర్మేంద్రకు ప్రతిపాదనలు పంపింది అషు. ఆ ఫోన్‌కాల్ ఆడియో రికార్డు ఇప్పుడు వైరల్ అవుతోంది.. అసలు, ఆ ఆడియోలో ఏముంది?. ధర్మేంద్ర అలియాస్ వెంకట్‌కి అషు ఇచ్చిన సెటిల్మెంట్ ఆఫర్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

అషురెడ్డి ఫోన్‌కాలఆడియో రికార్డు.ఇద్దరం కలిసి మాట్లాడుకుందామంటూ చీ=× ధర్మేంద్రకు అషు ప్రతిపాదన చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సెటిల్మెంట్ ఆఫర్‌ను ధర్మేంద్ర ముందు ఉంచింది అషురెడ్డి.. పెద్ద మనుషుల మధ్య మాట్లాడుకుందాం.. తన తరపున వేణుస్వామి, సీరియల్ నటి ప్రవీణ అక్క వస్తారని చెప్పుకొచ్చింది. లేదంటే, మనమిద్దరమే కలిసి కూర్చొని సెటిల్ చేసుకుందామంటూ మరో ఆఫర్ ఇచ్చింది అషురెడ్డి. మే వరకు టైమిస్తే కోటిన్నర రూపాయలు ఇచ్చేస్తానన్న అషు.. మిగతా డబ్బును లైఫ్‌లో సెటిలైయ్యాక ఇస్తానంటూ చెప్పింది. అయితే, ఈ వివాదంలోకి తన తల్లిని, అక్కను లాగొద్దంది అషురెడ్డి.. లేదు.. కుదరదు అంటే వేధింపుల కేసు పెడతానని ధర్మేంద్రను హెచ్చరించింది అషు.. అదే సమయంలో నీ ముఖం మళ్లీ చూడాలనుకోవడంలేదు.. దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదంటూ చెప్పుకొచ్చింది అషురెడ్డి..

అషు రెడ్డి ఆడియో..హైకోర్టును ఆశ్రయించిన అషు రెడ్డి..మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది అషురెడ్డి.. తన వివరణ తీసుకోకుండానే కేసు నమోదు చేశారని పిటిషన్ దాఖలు చేసింది. పెళ్లి పేరుతో తనను మోసంచేసి 9 కోట్ల 8 లక్షలు తీసుకుందన్న ధర్మేంద్ర ఫిర్యాదుతో కేసు నమోదైంది. లోన్లు తీసుకొని మరీ అషు౽ ఒడ్డి కోసం ఖర్చుచేశానన్నాడు ధర్మేంద్ర.. వారం కిందట నమో దుకాగా.. కేసు కొట్టివేయాలంటూ హైకోర్టుకు వెళ్లింది అషురెడ్డి..

## ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## 42 ఏళ్ల వయసులో నటుడిగా మారా..



ప్రముఖ రచయిత, నటుడు గొల్లపూడి మారుతీరావు.. తెలుగు సినిమా పై చెరగని సంతకం చేశారు ఈ దిగ్గజ నటుడు. ఎన్నో సినిమాలు, వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్నారు గొల్లపూడి మారుతీరావు. మొదట రచనా రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన, నటనకు మారిన తర్వాత ఎదురైన అనుభవాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నటన అనేది రచన కంటే సులువైన మార్గమని, ఇది తనకు ఎక్కువ పాపులారిటీని, ఆర్థిక ప్రయోజనాలను తెచ్చిపెట్టిందని గొల్లపూడి మారుతీరావు తెలిపారు. తన రచనా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిన మారుతీరావు, నటనలో సులభంగా విజయం సాధించడం గురించి మాట్లాడారు. కె. విశ్వనాథ్ నటించిన తొలి చిత్రం –శుభసంకల్పం– కు, అలాగే ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం –ఆత్మగౌరవం– కు తానే రచయితనని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ చిత్రాలు తన కెరీర్‌లో మైలురాళ్ళని ఆయన పేర్కొన్నారు. నటనలోకి ప్రవేశించిన తర్వాత పాత్రల

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.